# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 16-08-2025 పేజీలు : 13




ప్రమాదవశాత్తు వెలుగు పాఠశాల

# విద్యార్థికి విద్యుత్ షాక్..

- చిట్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స. జిల్లాకు రెఫర్
- విద్యార్థిని పరామర్శించిన తహసిల్దార్ ఇమామ్ బాబా
- వెలుగు వసతి గృహం ముందు ఏబీవీపీ ధర్నా.
- ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి
- బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్

చిట్యాల( ప్రజా జ్యోతి) ఆగస్టు15ః

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినికి జెండా పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలింది.వివరాల్లోకి వెళితే పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని దైనపల్లి సిరి జెండాకు సంబంధించిన కాగితాలను అతికిస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలింది.వెంటనే గమనించిన ఉపాధ్యాయులు చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. చికిత్స అందించిన వైద్యులు చేతులకు స్వల్ప గాయాలు అయ్యాయని, మెరుగైన వైద్యం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేసినట్లు తెలిపారు.

మిగతా 7లో...




## వరంగల్ఖమ్మం హైవేపై

# ఘోర రోడ్డు ప్రమాదం

- సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి
- క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు
- కాంగ్రెస్ నాయకులను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే

మిగతా 2లో...

## ప్రజా సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా

# ప్రభుత్వ పాలన

- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు
- ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు
- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన పంచాయతీ రాజ్,స్త్రీ, శిశుసంక్షేమ శాఖల మంత్రి సీతక్క





ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):

ప్రజా సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామనిరాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు, సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా, పండుగ వాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి.ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మిగతా 5లో...

## హసన్‌పర్తి మండల కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**హసన్‌పర్తి, ఆగస్టు-15(ప్రజాజ్యోతి):** స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హసన్‌పర్తి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి బి. సంజీవరెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి.హెచ్. రవి, తహసీల్దార్ సి.హెచ్. ప్రసాద్, మండల పరిషత్ సిబ్బంది, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ఆత్మకూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ ఎండి అంకూస్, మాజీ సర్పంచ్ సావురే రాజేశ్వరరావు, నాయకులు వంగాల భగవాన్ రెడ్డి, పాండవుల గోవర్ధన్, మాజీ ఉపసర్పంచ్ రేవూరి సంపత్ రెడ్డి, మాజీ గ్రామ అధ్యక్షుడు బాషబోయిన సాగర్, పొగాకుల సంతోష్, నత్తి కరుణాకర్, కొమ్ము కుమారస్వామి,పెరుమాండ్ల భిక్షపతి, తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న అసిస్టెంట్ లైన్ మెన్ శశికుమార్ గౌడ్

**టేకుమట్ల ఆగస్టు 15 ప్రజాజ్యోతి న్యూస్:జయశంకర్ భూపాలపల్లి జిల్లా** టేకుమట్ల మండలంలోని



రాఘవరెడ్డిపేట విద్యుత్ శాఖ అసిస్టెంట్ లైన్ మెన్ ఆకుల శశికుమార్ గౌడ్ ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు.శు క్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ కార్ఖే చేతుల మీదుగా అవార్డుఅందుకున్నారు.రాఘవరెడ్డిపేట పరిధిలో విద్యుత్ సమస్యలు లేకుండా నిరంతరంపర్యవేక్షిస్తూ, పరిష్కరించినందుకు గాను జిల్లాలో విద్యుత్ శాఖ నుంచిఉత్తమ ఉద్యోగిగా ఎంపిక అవార్డునుఅందుకున్నారు.ఈ సందర్భంగా రాఘవరెడ్డిపేట పరిధిలోని రైతులు వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులు శశి కుమార్ గౌడ్ ని అభినందించి,తన సేవలను ఇంకా ఇలాగే కొనసాగిస్తూ మరెన్నో అవార్డులు అందుకుంటూ,ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

# వరంగల్‌ఖమ్మం హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

**-సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి - టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి**

**-క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు - కాంగ్రెస్ నాయకులను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే**





**రాయపర్తి ఆగస్టు 15 ప్రజాజ్యోతి:** రాయపర్తి మండలంవరంగల్%-%ఖమ్మం జాతీయ రహదారి 563 పై మొరిపిరాల క్రాస్ రోడ్డు సమీపంలో శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం స్థానికులను, ప్రయాణికులను కలవరపరిచింది. ఖమ్మం వైపు వెళ్తున్న ఆర్టిసి బస్సు మరియు వరంగల్ వైపు వెళ్తున్న కంటైనర్ లారీ ఒకదానితో ఒకటి ఎదురెదురుగా ఢీకొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం సంభవించిన వెంటనే అక్కడున్న ప్రయాణికులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు.సంఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి వేగంగా స్పందించారు. రాయపర్తి మండల పోలీసు అధికారులకు ఫోన్ చేసి, తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదే సమయంలో, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఫోన్ చేసి, గాయపడిన బాధితులను ఆసుపత్రులకు తరలించడంలో సహాయం చేయాలని సూచించారు.తరువాత స్వయంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని, పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. బస్సులో చిక్కుకున్న గాయపడిన ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీయడానికి అక్కడున్న పోలీసులు, స్థానికులు కలిసి కృషి చేశారు.గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిపై సమాచారం సేకరించిన ఎమ్మెల్యే, వెంటనే వరంగల్ ఎం జి ఎంఆసుపత్రి సూపరింటెండెంట్, వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌లతో ఫోన్‌లో మాట్లాడారు. గాయపడిన వారికి అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించడంతో పాటు, అవసరమైతే అదనంగా 108 అంబులెన్స్ వాహనాలను సమకూర్చాలని ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూప్రజల ప్రాణాలు అత్యంత ప్రాధాన్యం. ఎక్కడ ప్రమాదం జరిగినా, ఎప్పుడు జరిగినా, తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు సహాయం చేయడం ప్రజా ప్రతినిధుల కర్తవ్యం. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలని అని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, వైద్య సిబ్బంది, పోలీసులు అందరూ కలిసి గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. బాధిత కుటుంబాలు, స్థానికులు ఈ వేగవంతమైన స్పందనకు ఎమ్మెల్యే మరియు ఝాన్సి రాజేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఘటనతో మొరిపిరాల క్రాస్ పరిసర ప్రాంతం కొంతసేపు రవాణాకు అంతరాయం ఎదుర్కొంది. అనంతరం పోలీసులు వాహనాలను తొలగించి, రవాణా వ్యవస్థను పునరుద్ధరించారు.

## బీజేపీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** బీజేపీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిపారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, తిరంగా యాత్ర సందర్భంగా మండల కేంద్రంలో జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్రం కోసం అమరులైనటువంటి స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవడం జరిగింది. అలాగే భారతదేశం కోసం సరిహద్దుల్లో ఉన్నటువంటి జవాన్లకు మద్దతుగా ఆత్మకూర్ మండల కేంద్రంలో పోచమ్మ సెంటర్ నుండి ప్రారంభమై ఆత్మకూరు మండల కేంద్రంలో తిరంగా యాత్రలో భాగంగా జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృఢమైన సంకల్పం, నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల, ధైర్యసాహసాలు, దేశ ప్రజల ఉమ్మడి ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సిందూర్ గొప్ప విజయం సాధించిందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మోదీ నాయకత్వంలో కొత్త సుసంపన్న, బలమైన, ఆత్మనిర్భర్ భారత్ కు ఇది నిదర్శనం, ప్రతి పౌరుడికీ గర్వకారణం, ఆపరేషన్ సిందూర్ అఖండ విజయం తర్వాత దేశవ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకంతో దేశభక్తి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారని, అదే ఉత్సాహంతో ఈరోజు జాతీయవాదం పెంపొందించడానికి ప్రజల్లో రాబోవు తరాలకు దేశభక్తి భావం కలగజేస్తూ బీజేపీవైం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పిటిసి టింగిలికారి సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి, రవ్వ శివప్రసాద్, మాజీ ఎంపీటీసీ బయ్య రమరాజు, యువ మోర్చా అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, బోల్లెపల్లి రాజు గౌడ్, జక్కుల మహేందర్, వెలిదే సదానందం, బలభద్ర దినేష్, కోరుకొప్పుల ప్రశాంత్, పెండ్యాల సునీల్ రెడ్డి, కాడబోయిన సునీల్, వేముల సురేష్, పోగుల యాదగిరి, బూర దశరథం, ముద్దేర గోపాల్, కుక్కల కుమారస్వామి, పిట్టల స్వామి, మాచర్ల స్వామి, బండి శ్రావణ్ కుమార్, బూర రామనాథం, రామారావు, రామకృష్ణ, సాయిరాం వివిధ గ్రామాల కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గార్ల, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):** గార్ల మండలం కేంద్రం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ జెండా ఎగురవేసిన నా సింగిల్ విండో చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ స్వాతంత్ర్య దినోత్సవం గురించి సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ బానిస సంకెళ్ల నుంచి భారతీయులు శాశ్వతంగా విముక్తి చెంది స్వేచ్ఛ స్వాతంత్రాలను పొందిన దేశ స్వాతంత్రం కోసం పోరాడిన త్యాగధనులను స్మరించుకుంటూ, 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గార్ల సొసైటీ వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, సొసైటీ డైరెక్టర్లు, గట్టిపాటి రాజారావు, ఆదెపు వెంకటేశ్వర్లు, రామారావు, కడియం వెంకన్న, మాజీ ఎంపీపీ వెంకట్ లాల్, మాజీ వైస్ ఎంపీపీ, కట్టబోయిన శ్రీనివాసరావు, భానోత్ హరి రామ్ నాయక్, శ్రీను గౌడ్, కోట ఉత్తరయ్య, సొసైటీ సీఈవో, సింగు వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది, భీముడు, రవి శేఖర్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రమాదవశాత్తు వెలుగు పాఠశాల విద్యార్థికి విద్యుత్ షాక్

**చిట్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స, జిల్లాకు రెఫర్**

**విద్యార్థిని పరామర్శించిన తహసిల్దార్ ఇమామ్ బాబా**

**వెలుగు వసతి గృహం ముందు ఏబీవీపీ ధర్నా**

**ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి:బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్**



**చిట్యాల( ప్రజా జ్యోతి) ఆగస్టు15:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినికి జెండా పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలింది.వివరాల్లోకి వెళితే పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని దైనపల్లి సిరి జెండాకు సంబంధించిన కాగితాలను అతికిస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలింది.వెంటనే గమనించిన ఉపాధ్యాయులు చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. చికిత్స అందించిన వైద్యులు చేతులకు స్వల్ప గాయాలు అయ్యాయని, మెరుగైన వైద్యం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉందని తెలియడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు.కాగా చికిత్స పొందుతున్న విద్యార్థిని సిరిని చిట్యాల తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్ పరామర్శించి విద్యుత్ షాక్ కు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో హాస్టల్ ముందు ధర్నా.:చిట్యాల మండలకేంద్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థికి విద్యుత్ షాక్ తగిలిందని తెలియడంతో చిట్యాల ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో వసతి గృహం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ప్రేమ్ కుమార్,నగర కార్యదర్శి బుర్ర అభిజ్ఞ మాట్లాడుతూ విద్యార్థులతో జెండా పనులు చేయించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రస్తుతం విద్యార్థి పరిస్థితి విషమంగా ఉందని అందుకనే జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేశారని ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.**ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలి:-బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్.**వెలుగు పాఠశాల ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని బిజెపి చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యారినికి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలిందని విషయం తెలుసుకొని ఆసుపత్రిలో పరామర్శించారు.ప్రిన్సిపాల్ యొక్క నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగిందని విద్యార్థులు తెలిపారన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని, లేదంటే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య, మైదం శ్రీకాంత్, రాజేందర్, రమేష్ ,వివేక్ ,కదం రాజు ,కేంసారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడుకలు

**టేకుమట్ల ఆగస్టు 15 ప్రజాజ్యోతి న్యూస్:** శాసన మండలి లో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి కుమారుడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడకలను బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు, అభిమానులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,స్వీట్లు,పండ్లు పంపిణీ చేసి బాణావంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో చల్లంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నామని అభిమానులు తెలిపారు. ఈ కార్యాక్రమంలో బీఆర్ఎస్ కార్మికశాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణగౌడ్, యువజన నాయకుడు తోట సాగర్,టౌన్ అధ్యక్షుడు నిమ్మల స్వామి,బొల్లు రమణారెడ్డి,పోన్నం చంద్రయ్య,గట్టు రవి, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య, కట్ల శ్రీను,మండల యుగేందర్ రెడ్డి,పాల శంకర్,రేణుకుంట్ల రాము,కుమార్, మాదరపు కుమారస్వామి, సరికొమ్ముల ప్రభాకర్, మేకల తిరుపతి, పెసరు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గార్ల, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):** గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక గార్ల నెహ్రూ సెంటర్ లో జాతీయ జెండా ను తాళ్ళ పల్లి కృష్ణ గౌడ్ ఆవిష్కరించారు ఈ వేడుకలలో వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావూరి వెంకటరామయ్య, మాలోత్ వెంకట్ లాల్, శ్రీమతి సంసాద్ బేగం, కట్టబోయిన శ్రీనివాస్, టిక్యా లక్ష్మణ్, అజ్మీర బన్సీ లాల్, బనోత్ హాథిరాం నాయక్,కత్తి సత్యం,పానుగంటి రాధ కృష్ణ,యాదగిరి, కోట ఉత్తరయ్య ,మొహమ్మద్ మొయిన్ ఖాన్, జంపాల వెంకన్న, తోడేటి శ్రీను,పోతుల నరసింహారావు,అదేపు వెంకటేశ్వర్లు, మొగిలి వెంకన్న, అజ్మీరా రాము,రాములు,బుచ్చిబాబు, పాషా, మీగడ శ్రీను, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## సహకారసంఘాల పదవీకాలం పొడిగించడం హర్షనీయం

**తొర్రూరు, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి ):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలాన్ని పొడగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట పిఏసిఎస్ పాలకవర్గ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీకాలం మరో ఆరు నెలలు పొడగించడంతో రైతులకు మేలు చేకూరుతుందని తెలిపారు. సహకార సంఘాల ద్వారా రైతులకు ఆర్థిక , ఆర్థికేతర ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు.సహకార సంఘాల ద్వారా రైతులకు పంట రుణాలతో పాటు దీర్ఘకాలిక రుణాలు, బంగారం తాకట్టు, వాహన, ఇతర రుణాలు అందజేస్తున్నారని, అలాగే ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాల విక్రయాలు చేపడుతున్నామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ప్రతీ సీజన్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్లు కె.జనార్దన్ రాజు, ఉపేందర్ రెడ్డి,టీకు నాయక్, బానోత్ వెంకన్న,బాలు నాయక్, పాపిరెడ్డి, అన్నపురం రవి, యనమల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## బాలుడి ఆకస్మిక మరణం

**- కమ్మరిగూడెం గ్రామంలో విషాదం**

**- స్వాతంత్ర్యదిన వేడుకలో పాల్గొనడానికి వెళుతూ మృతి**



**వెంకటాపురం,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కమ్మరిగూడెం గ్రామంలో విషాదం నెలకొంది. స్థానికుల కథనం ప్రకారం బెస్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కమ్మరిగూడెం గ్రామానికి చెందిన తోకల గంగయ్య,లక్ష్మి కుమారుడు నితీష్ కుమార్ (7)శుక్రవారం ఉదయం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి వెళు తున్న క్రమంలో మార్గమధ్యలో పిట్స్ రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. గమనించిన తల్లిదండ్రులు హుటా హుటానా వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్షించి వైద్యం అందిస్తుండగానే చికిత్స పొందుతూ మృతి చెందాడు. అయితే బాబు పుట్టినప్పటి నుండి అతనికి గుండె సంబంధిత వ్యాధి ఉన్నట్లు స్థానికులు తెలిపారు. నితీష్ కుమార్ మరణ వార్తతో కమ్మరిగూడెం గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

# ప్రభుత్వ కార్యాలయాల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

## - రెవెన్యూ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసిన తాహశీల్దార్

**వెంకటాపురం,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ముందుగా రెవెన్యూ కార్యాలయంలో రాజకీయ నాయకులు,పోలీస్,రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో తహశీల్దార్ వేణుగోపాల్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పోలీస్ స్టేషన్,వ్యవసాయ సహకార సంఘం ఆఫీస్,ఫారెస్ట్ కార్యాలయం ఇలా మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో



జాతీయ జెండాలను ఎగరవేశారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా




**భీమదేవరపల్లి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) :** మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.వాడవాడల రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గవర్నమెంట్, ప్రైవేట్ స్కూల్స్,ప్రైవేట్ సంస్థలు, బ్యాంకులు, పోస్టాఫీసుల వద్ద మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వీరేశం ,తాహసిల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రాజేష్, ముల్కనూర్ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ సాయిబాబు, వంగర పోలీస్ స్టేషన్లో ఎస్సై,ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంకులో అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి , జి ఎం మార్పాటి రామ్ రెడ్డి, పశు వైద్యశాలలో డాక్టర్ మాలతి రెడ్డి ,ఐకెపి కార్యాలయంలో ఏపీఎం , కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయంలో కార్యనిర్వాహణాధికారి పి కిషన్ రావు, దేవాలయ సిబ్బంది, అర్చకులు, మహిళా, పురుషుల పొదుపు సంఘాల్లో ఆయా అధ్యక్షులు, గ్రామస్తులులతోపాటు వివిధ ప్రభుత్వ కార్యాలయంలో ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు, అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలో ఎక్కడ చూసినా మువ్వన్నెల జెండాల రెపరెపలతో దేశభక్తి ఉట్టిపడింది. మండల వ్యాప్తంగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో డిప్యూటీ తహశీల్దార్ , రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు లతోపాటు, వివిధ గ్రామాలలో ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులుజాతీయ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా ఆయా గ్రామాలలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సహకార గ్రామీణ సొసైటీ సంఘ ఉపాధ్యక్షులు గజ్జి వీరయ్య, కార్యవర్గ సభ్యులు ఈర్ల మూగయ్య, కంది రవిందర్ రెడ్డి, అంబాల రాములు, బేల కనుకమ్మ, చెవ్వల్ల బుచ్చయ్య, గుగ్లోతు బాషు, బొల్లపెల్లి వీరా రెడ్డి, మంద శ్రీనివాస్, కర్రె మహేందర్, బొల్లంపెల్లి కుమారస్వామి, గనెబోయిన శ్రీనివాస్, గుర్రాల భాస్కర్ రెడ్డి, కాశిరెడ్డి వసంత, సంఘ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం

## - మున్సిపాలిటీ పిఎసిఎస్ కార్యాలయంలో జెండా ఎగరేసిన విప్




**మరిపెడ,ఆగస్టు15(ప్రజాజ్యోతి):** దేశ విముక్తి కోసం అసువులు బాసిన అమరులను ప్రతి ఒక్కరూ కీర్తించుకోవాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో, మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఎగురవేశారు.మండల వ్యాప్తంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అన్ని కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు.అగ్రికల్చర్ కార్యాలయంలో ఏడిఏ విజయచంద్ర,ఏవో వీరా సింగ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో సిఐ రాజ్ కుమార్ గౌడ్, ఎస్సై బోలగాని సతీష్,అదరపు ఎస్సై కోటేశ్వరరావు,తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కృష్ణవేణి, ఆర్ ఐ శరత్చంద్ర,ప్రభుత్వ ఆసుపత్రిలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి నాయక్ జాతీయ జెండా ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ విజయానంద్,సొసైటీ సీఈవో నరేష్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు,మాజీ సర్పంచ్ రామ్ లాల్,మాజీ వైస్ చైర్మన్ మున్సిపాలిటీ బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ కిషన్ నాయక్,నాయకులు షేక్ అఫ్జల్,జాటోత్ సురేష్,నరేష్, దస్రు,జరుపల విజయ్,శ్రీను, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ ఓటు బ్యాంక్ తప్పుడు ఆరోపణ

## -ములుగులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం పట్ల ఖండించిన బిజెపి

## -- బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** బిజెపి వైపు కాకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఓటు బ్యాంక్ కోసం కాంగ్రెస్ పార్టీ తప్పుడు ఆరోపణలు చేస్తుందని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆరోపించారు.ఈ మేరకు ములుగులో ఒక ప్రకటన విడుదల చేశారు.భారత దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుగుతున్న ఈ పవిత్ర రోజున,స్వాతంత్ర్య సమరయోధులను స్మరిస్తూ దేశభక్తి పెంపొందించు కోవాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చి,దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీలను నిర్వహించారని,ప్రతి ఒక్కరూ తమ ఇంటి పైన స్వచ్ఛందంగా జాతీయ జెండాలు ఎగరవేసి, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుతూ,దేశభక్తిని చాటుకుంటూ భారతదేశం పండుగ వాతావరణంలో ఉందని అన్నారు.అయితే, దేశభక్తి ఉత్సాహంలో భాగస్వామ్యం కావాల్సిన సమయంలో, కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రజల దృష్టిని మళ్లించేందుకు, ఓటు బ్యాంక్ కోసం తప్పుడు ఆరోపణలతో రాజకీయ నాటకం ఆడుతూ, ములుగులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం పట్ల భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా తీవ్రంగా ఖండిస్తోంది.తెలంగాణలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ చేసిన నకిలీ ఓట్లతోనే మీరు అధికారం చేపట్టలేదా? ముందు ములుగు జిల్లా ప్రజలకు గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గారు సమాధానం చెప్పాలి. తప్పుడు వాగ్దానాలు, అమలు కాని ఆరు గ్యారంటీలతో ఏ ఒక్క గ్యారంటీ అమలు చేయకుండా హంగూ ఆర్భాటాలతో తిరుగుతూ, మీ పాలన అభివృద్ధి శిలాఫలకాలకే పరిమితం అవుతోంది.మీ పాలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నా, గ్రామాలలోని సమస్యలను పట్టించుకోకుండా ఇలాంటి కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించడం ప్రజాస్వామ్య విలువలను తక్కువ చేసి చూపినట్లేనని ఎన్నికల సమయంలో డబ్బు,మద్యం పంపిణీ వంటి అక్రమాలను రాష్ట్ర ప్రజలు మరచిపోలేదని అన్నారు.ఇప్పుడు బిజేపిపై ఆరోపణలు చేస్తూ, ప్రజాస్వామ్యం కాపాడాలి అనే పేరుతో ర్యాలీలు నడపడం కేవలం పాపం కప్పిపుచ్చే డ్రామా మాత్రమేనని ఆరోపించారు.తెలంగాణలోనే కాకుండా దేశమంతటా అభివృద్ధి, పారదర్శక పాలన,జాతీయ భద్రత కోసం పోరాడుతున్న బిజెపిపై అసత్య ప్రచారం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే. కానీ ములుగు ప్రజలు మీ నిర్వాహకతను బాగాతెలుసని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈమోసపూరిత రాజకీయాలతో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని నమ్ముతున్నామని అన్నారు.బీజేపీ మాత్రం ఎల్లప్పుడూ దేశం కోసం, ప్రజల కోసం,సత్యం కోసం నిలుస్తుందని తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**హసన్ పర్తి, ఆగస్టు-15(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజినీకుమార్ జాతీయ జెండా ఆవిష్కరించి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ పాడి మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు మేక భగవాన్ రెడ్డి, గ్రామ పార్టీ నాయకులు, పెద్దలు, యువజనులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వ పాలన

**- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు**

**- ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

**- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన పంచాయతీ రాజ్,స్త్రీ, శిశుసంక్షేమ శాఖల మంత్రి సీతక్క**





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ప్రజా సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామనిరాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు, సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా, పండుగ వాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి.ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి మంత్రి సీతక్క ప్రసంగించారు.ఈ సందర్భంగా వేడుకలకు హాజరైన చిందం రాజమల్లు అనే స్వాతంత్ర్య సమర యోధుడిని మంత్రి సీతక్క సన్మానించారు.ముఖ్యఅతిథి మంత్రి సీతక్క జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా అధికారులకు,ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు.డిఆర్డీఏ ద్వారా మహిళ సంఘాలకు బ్యాంకు లింకేజి రుణాలు 492 సంఘాలకు,31 కోట్ల 50 లక్షల చెక్కును జిల్లా సమాఖ్య సభ్యులకు మంత్రి సీతక్క అందజేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా ఇద్దరు లబ్ధిదారులకు కుట్టు మిషన్ లను పంపిణీ చేశారు.10వ తరగతిలో,



ఇంటర్మీడియట్ లో టాపర్లు గా నిలిచిన 4 విద్యార్థులకు రూ.10 వేల చోప్పున బహుమానం అందించారు. మెప్మా క్రింద 148 స్వయం సహాయక మహిళా సంఘాలకు 17 కోట్ల 36 లక్షల 98 వేల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు.పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.ఎదనిండ దేశభక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు.ఈ సందర్భంగా చిన్నారులను మంత్రి సీతక్క జిల్లా ఉన్నత అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వ్యవసాయ, ఉద్యానవ పట్టు పరిశ్రమ శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖ,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ,గృహ నిర్మాణ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి సందర్శించారు.ఈ వేడుకల్లో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,అదనపు ఎస్పీ సదానందం,డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జీ,సంపత్ రావు, ఎస్ఎస్ టియు వైస్ చాన్సలర్,గ్రంథాల సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఆర్డీఓ వెంకటేశ్, అన్ని శాఖలకు చెందిన అధికారులు,ప్రజా ప్రతినిధులు,స్వాతంత్ర్య సమరయోధులు,జిల్లాలోని అన్ని కార్యాలయల సిబ్బంది,ప్రజలు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**వెంకటాపురం,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణ ముందు ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగరవేశారు.అనంతరం దేశ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.మిఠాయిలు పంచుకొని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకొని..భరతజాతి విముక్తి పొందిన చారిత్రాత్మక మైనరోజని,మనం స్వాతంత్ర్యం పొంది 78 సంవత్సరాల పూర్తి చేసుకొని 79 వసంతంలోకి అడుగుపెడుతున్నామని తెలిపారు.దేశ ప్రజలకు స్వేచ్ఛను అందించడానికి అలుపెరుగని పోరాటాలు చేసిన ఎందరో త్యాగదనులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు,బి-బ్లాక్ అద్యక్షులు చిడెం సాంబశివరావు,బాలసాని వేణు,సీనియర్ నాయకులు కాల్వ సుందర్రావు,మద్దుకూరి ప్రసాద్,యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ,మాజీ ఎంపిటిసిలు గార్లపాటి రవి,కొండపర్తి సీతాదేవి,సొసైటీ సభ్యులు పల్నాటి ప్రకాశరావు,శ్రీరాముల రమేష్,పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఐ,ఎస్సై,ఎంపీడీవోలకు ఉత్తమ సేవా పురస్కారం



**చిట్యాల( ప్రజాజ్యోతి)ఆగస్టు15:** చిట్యాల సీఐ దగ్గు మల్లేష్ యాదవ్,ఎస్సై జి. శ్రావణ్ కుమార్,ఎంపీడీవో జయశ్రీ ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ కార్గే చేతుల మీదుగా వారు అవార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా చిట్యాల పరిధిలోని ప్రజలు అభినందించి,సేవలను ఇంకా ఇలాగే కొనసాగిస్తూ మరెన్నో అవార్డులు అందుకుంటూ,ఉన్నత పదవులు చేపట్టాలని అభినందించారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చిట్యాల( ప్రజా జ్యోతి) ఆగస్టు15:**మండలంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తహాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఇమామ్ బాబా,పోలీస్ స్టేషన్ లో సీఐ దగ్గు మల్లేష్ యాదవ్,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయశ్రీ, ప్రెస్ కార్యాలయంలో అధ్యక్షుడు కాట్రేవుల



ఐలయ్య,చౌరస్తాలో మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్,పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ లో డైరెక్టర్ చెన్న చందర్,ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్చార్జి సూపర్డెంట్ శ్రీకాంత్, వెలుగు బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీదేవి,మోడల్ పాఠశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ రమేష్, కాకతీయ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు రాజ్ మహమ్మద్,కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రిన్సిపాల్ సుమలత,వివిధ సంఘాల నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన డైనింగ్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

**టేకుమట్ల ఆగస్టు 15 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లి(బి) గ్రామంలో శుక్రవారం జిల్లాపరిషత్ఉన్నత పాఠశాలలో నూతనముగా నిర్మించిన డైనింగ్ హాల్ నుప్రారంభించినభూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేయుటకు సులువుగా ఉంటుందని,రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయాలనే ఉద్దేశ్యంతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం 11 వేల ఉపాధ్యాయపోస్టులను నియమించింది అని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అధికారులు మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి,కత్తి సంపత్,దసారపు సదానందం,మాధం కొమురయ్య,తోడేటి కుమార్,వీరేశం,దొంతుల శ్రీనివాస్,మొగిలి రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో స్టీల్ సామాగ్రి పంపిణీ




**భీమదేవరపల్లి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** కీర్తిశేషులు పొన్నం సత్తయ్య గౌడ్ చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం స్టీల్ వస్తువులను శుక్రవారం కార్యనిర్వాహణాధికారికి కి ట్రస్టు అధికారులు అందజేశారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రముఖ సేవ సంస్థలు, విద్యాలయాలు, హెటల్స్ ప్రజలు ఎక్కువ ఉన్న స్వచ్ఛంద సేవా సంస్థలు దేవా లయాలకు నియోజకవర్గ మొత్తములో పొన్నం చారిటబుల్ ట్రస్ట్ నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పంద్రాగస్టు రోజు శ్రావణమాసం కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయానికి స్టీల్ అన్ని 13రకాల స్టీల్ వస్తువులను శ్రీ వీరభద్ర స్వామి కార్యనిర్వాణాధికారి కి అందజేశారు. మంత్రి క్యాంపు కార్యాలయం నుండి ఓ ఎస్ డి శ్రీనివాస్ రెడ్డి , మల్లేశం , కళ్యాణ్ , కొత్తకొండ దేవాలయానికి వచ్చి ఈ కార్యక్రమంలో కొత్తకొండ గ్రామ కాంగ్రెస్ నాయకులు పిడిశెట్టి కనకయ్య మాజీ దేవస్థానం చైర్మన్, కాంగ్రెస్ నాయకులు ఆదరి రవీందర్, యాటపోలు శ్రీనివాస్, పూదరి రవీందర్ , డాక్టర్ ఎదులాపురం తిరుపతి,కంకరల సమ్మయ్య,కొంగుండ సమ్మయ్య, దేవాలయ అర్చకులు సిబ్బంది , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తిలో మువ్వన్నెల జెండా రెపరెపలు



**రాయపర్తి ఆగస్టు 15 ప్రజాజ్యోతిః** రాయపర్తి మండలంలోని గ్రామాలలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి మువ్వన్నెల జెండా రెపరెపల మధ్యన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. సందర్భంగా మండల కేంద్రం లో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్యం శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కిషన్, స్థానిక పశు వైద్యశాలలో డాక్టర్ శృతి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజేందర్, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో పిహెచ్సి డాక్టర్ పిఎసిఎస్ లో కుందూరు రామచంద్రారెడ్డి చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు అమరవీరుల స్తూపం వద్ద మండల పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో రవీందర్ రెడ్డి, యువజన సంఘాలు ,మహిళా సంఘాలు, సంఘ ఆధ్వర్యంలో ఘనంగా మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారత దేశ స్వాతంత్రం కోసం పోరాడిన అమరుల త్యాగాల గుర్తు చేసుకున్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

# పదవ తరగతి విద్యార్థులకు నగతు బహూకరణ





**శాయంపేట ఆగస్టు 15 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ ఎస్ బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో 2024-25 సంవత్సరంలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దాతలు నగదు రూపాయలను అందించారు. మొదటి బహుమతిగా ప్రొఫెసర్ బాసని శంకరయ్య జ్ఞాపకార్థం 5000 రూపాయలు రంగు సంజయ్ కు బాసని సుబ్రహ్మణ్యం అందజేశారు. ద్వితీయ బహుమతిగా దిడ్డి సాంబయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు ధిడ్డి రమేష్ 4000 రూపాయలు గొట్టిముక్కుల సాయి కృష్ణ కి అందజేశారు. తృతీయ బహుమతిగా ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కీర్తిశేషులు సామల వీరేశం జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి సాదు వంశీ కి 3000 రూపాయలను అందజేశారు. అలాగే జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ప్రథమ బహుమతి నామని అక్షయకు కీర్తిశేషులు బాసని సుదర్శనం జ్ఞాపకార్థం వారి భార్య భాషని అరుణ తరపున 5000 రూపాయలను బాసని సుబ్రహ్మణ్యం ద్వితీయ బహుమతిగా దిడ్డి సాంబయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు దిడ్డి రమేష్ 4000 సాయి శ్రీ కి అందజేశారు.తృతీయ బహుమతిగా కీర్తిశేషురాలు సామల రాధమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి 3000 ఎండి అమ్రిన్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీలత, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, దిడ్డి ప్రభాకర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్లు దాసరి కల్పన, కానుగుల కవిత, ఉపాధ్యాయులు ఉపాధ్యాయినిలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాకాల చెరువును సందర్శించిన బానోత్ కిషన్ నాయక్ బృందం



**సంగెం,ఆగస్టు15(ప్రజాజ్యోతి):** పాకాల చెరువును మండలంలోని బిక్కోజినాయక్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకులు బానోత్ కిషన్ నాయక్ బృందం శుక్రవారం రోజున సందర్శించారు.సందర్శించిన వారిలో సొసైటీ మాజీ చైర్మన్ సపవట్ కిషన్ నాయక్,మాజీ ఉపసర్పంచ్ బానోత్ ఓంకార్ నాయక్,బాదావత్ రమేష్ నాయక్,బాణోత్ కిషన్ నాయక్,బానోత్ బాలు నాయక్,గుగులోత్ వెంకటేశ్వర్లు నాయక్,సర్దార్,తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## తాసిల్దార్ శ్రీనివాస్



**రాయపర్తి ఆగస్టు 15** ప్రజాజ్యోతిఃవరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామ శివారు లో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి 563 పై శుక్రవారం జరిగిన ఆర్టీసీ బస్సు కంటైనర్ లారీ ఢీకొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడి ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారినీ సందర్శించి జిల్లా కలెక్టర్ ఆదేశం ప్రకారం మెరుగైన సేవలను అందించాలని ఆర్డీవో సత్యపాల్ రెడ్డి కి ఎంజీఎం సూపర్డెంట్ కు ఆర్ఎంఓ కు తెలియజేయడం జరిగిందని స్థానిక తహసీల్దారు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఎస్ఐ



**టేకుమట్ల ఆగస్టు 15, ప్రజాజ్యోతి న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకున్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ కార్గే చేతుల మీదుగా వారు అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా టేకుమట్ల పరిధిలోని ప్రజలు అభినందించి,సేవలను ఇంకా ఇలాగే కొనసాగిస్తూ మరెన్నో అవార్డులు అందుకుంటూ,ఉన్నత పదవులు చేపట్టాలని అభినందించారు.

# మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి మండల పర్యటన




**లింగాల గణపురం, ఆగస్టు, 15 (ప్రజా జ్యోతి):** మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన లింగాల గణపురం మండలం మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి పటేల్ గూడెం గ్రామంలోని పెంతల మోహన్ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 ఆర్థిక సాయం అందించారు పెండ్లి సోమలక్ష్మి మరణించగా వారి కుటుంబానికి 5000 ఆర్థిక సాయం అందజేశారు. ప్రమాదంలో గాయపడ్డ నక్కిరెడ్డి కుమార్ కు వైద్య ఖర్చులకు వేలు ఆర్థిక సాయం చీటూరు గ్రామంలోని పోశెట్టి ఇటీవల అనారోగ్యంతో మరణించిన గా వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నాం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పిలుపుమేరకు సందర్శించారు. కార్యక్రమంలో లింగాల గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, సీనియర్ నాయకులు బొల్లంపల్లి నాగేందర్, ఐల మల్లేష్ , గ్రామ శాఖ అధ్యక్షులు నకీర్త మల్లయ్య, పొన్నాల బుచ్చిరెడ్డి, యూత్ నాయకులు సంపత్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన జాతీయ పతాకం



**టేకుమట్ల ఆగస్టు 15 ప్రజాజ్యోతి న్యూస్:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ విజయలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలపలన చేశారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గితాలాపన చేశారు.స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై దాసరి సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల పోరాట ఫలితమే ఈరోజు స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపు కోవడం శుభ పరిణామం అన్నారు. వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్లు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు అనంతరం జాతీయ గీతాలాపన చేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పోలీస్ శాఖ సిబ్బంది మండల ప్రజా పరిషత్ సిబ్బంది అధికారులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**టేకుమట్ల ఆగస్టు 15 ప్రజాజ్యోతి న్యూస్** :మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ జాతీయ జెండాను ఎగరవేసి,కాంగ్రెస్ నాయకులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.అలాగే బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి బిఆర్ఎస్ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు.మరియు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుర్రపు నాగరాజు గౌడ్ జాతీయ జెండాను ఎగరవేసి బిజెపి నాయకులతో జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమం లో వివిధ రాజకీయ పార్టీ నాయకులు,తదితరులు పాలుగోన్నారు.




## డాక్టర్ మహేందర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వైద్య సిబ్బంది

**వాజేడు, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కొమరం మహేందర్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం డాక్టర్ మధుకర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది వైద్యాధికారి మహేందర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, వైద్య సిబ్బంది ఉన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ జెండాను ఎగురవేయని పోస్టాఫీస్

### ఉద్యోగుల నిర్లక్ష్యానికి నిదర్శనం



**నెక్కొండ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**
దేశమంతటా స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్న తరుణంలో వరంగల్ జిల్లాలోని నెక్కొండ మండల కేంద్రంలోని పోస్టాఫీస్ మాత్రం దీనికి దూరంగా ఉంది. స్వాతంత్ర్య వేడుకల పట్ల ఉద్యోగులు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. జాతీయ జెండాను ఎగురవేయాల్సిన ఉద్యోగులందరూ విధులకు డుమ్మా కొట్టారు. దీనితో ఉదయం 10 గంటలు దాటినా కార్యాలయ గేటుకు తాళం వేసి ఉంది. ప్రజలు పోస్టాఫీసుకు వచ్చి గేటుకు తాళం వేసి ఉండటం చూసి ఆశ్చర్యపోయారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ జాతీయ జెండాను ఎగురవేయకుండా ఉద్యోగులు నిర్లక్ష్యం వహించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోందని, దీనిపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జాతీయ పండుగను నిర్లక్ష్యం చేసిన ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నల్లబెల్లి మండలంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**నల్లబెల్లి ఆగస్టు 15 (ప్రజా జ్యోతి ):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన నల్లబెల్లి సహా గ్రామాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తహసిల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో రవి, ఎస్ఐ గోవర్ధన్ నేతృత్వంలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆచార్య అంగన్వాడి కేంద్రాలలో ధనలక్ష్మి సునీత ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రవీందర్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు వసంత స్థానిక గ్రామపంచాయతీలో కార్యదర్శి ధర్మేందర్ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట మాజీ జడ్పిటిసి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్గౌడ్ యువ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో దామ సాంబయ్య బస్టాండ్ ఆవరణలో దళిత మేధాశక్తి రాష్ట్ర నాయకుడు బొట్ల పవన్ ఆటో యూనియన్ లు వి ఎఫ్ జి సొసైటీ ఆవరణలో సంఘం అధ్యక్షుడు నాగవెల్లి శ్రీను తెలంగాణ గ్రామీణ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ కోఆపరేటివ్ బ్యాంక్ ఆవరణలో బ్యాంక్ మేనేజర్లు పంద్రాగస్టు సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు పలు పార్టీలు సంఘాలు ఈ వేడుకల్లో భాగస్వామ్యం అయ్యాయి. పలు సంఘాలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాయి. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ప్రసంగాలు జరిగాయి. స్వాతంత్ర్య వీరులను స్మరించుకున్నారు. ప్రజల్లో దేశభక్తి ఉత్సాహం వెల్లివిరిసింది.

## ఓటు చోరీ చేసి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ

### -ఓటు చోరీ ప్రజాస్వామ్యంపై దాడి

### -కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్



**బయ్యారం,,ఆగస్టు 15. ప్రజా జ్యోతి:** రాహుల్ గాంధీ లేవనెత్తిన ఓటు చోరీ చేసినట్టు సుప్రీం కోర్టు తీర్పుతో రుజువైందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం గణేష్ మాట్లాడుతు బీహార్ లో 65 లక్షల తొలగించిన ఓట్లను వెబ్సైట్లో పెట్టాలని,వాటిని తొలగించడానికి గల కారణాలను తెలియజేయాలని, దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ ఓటు చోరీ చేస్తున్న విషయాన్నీ మన కాంగ్రెస్ నాయకులు వెలికితీసి ప్రజల ముందు పెట్టారన్నారు.ఇది దేశ ప్రజల హక్కులపై దాడనీ అన్నారు.ఇది రాజ్యాంగంపై దాడని,బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసి, నియంతృత్వాన్ని పెంచుకోవాలని చూస్తోందనీ,ఓటు హక్కు కోసం అడిగిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్ట్ చెయ్యడం ప్రజాస్వామ్యంలో సహించరాని నేరమని అన్నారు.దేశంలో ప్రతిపక్షాన్ని అణగదొక్కి ప్రజల స్వరాన్ని మూయాలన్న బీజేపీ కుట్రలు ఎప్పటికీ సఫలం కావని, కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం, రాజ్యాంగం కోసం చివరి శ్వాస వరకు పోరాడుతుందని తెలిపారు.ఓటు హక్కును కాపాడటమే నిజమైన దేశభక్తి అని,ఈ పోరాటం రాబోయే రోజుల్లో మరింత ఉధృతం కానుందని హెచ్చరించారు.సత్యాన్ని ఎప్పటికీ అణచలేరని,సత్యం ఎప్పటికీ గెలుస్తుందనీ తెలిపారు.దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటంలో కాంగ్రెస్ పార్టీ వెనుకడుగు వేయదని,ప్రజల ఓటు హక్కు కాపాడే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని పేర్కొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- రెపరెపలాడిన జాతీయ త్రివర్ణ పతాకం**




**వాజేడు, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ త్రివర్ణ పతాకం ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. 1947వ సంవత్సరం ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందిన జ్ఞాపకార్థంగా జరుపుకుంటారు. ఈ రోజున దేశవ్యాప్తంగా ప్రజలు జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి గీతాలు పాడుతారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటారు. మండలకేంద్రంలోని తహసీల్దార్, మండల ప్రజా పరిషత్, పోలీస్ స్టేషన్ లతో పాటు మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, వైద్యశాలలు, బ్యాంక్ లు, ఐకెపి, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రవేట్ సంస్థలలో ఆయా కార్యాలయాల అధికారులు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి మిఠాయిలను పంచారు. తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ శ్రీనివాసరావు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యం నుండి భారతదేశం 1947వ సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందడానికి మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, లాల్ బహదూర్ శాస్త్రి, లాలా లజపతి రాయ్, రాణి లక్ష్మీ బాయి, బాల గంగాధర్ తిలక్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వంటి మహానుభావులు నిస్వార్థ కృషితో బ్రిటిష్ పాలన నుండి స్వేచ్ఛ పొందడానికి వారు చాలా త్యాగాలు చేయాల్సి వచ్చిందని, స్వాతంత్ర్య సమరయోధుల ధైర్యాన్ని కూడగట్టుకుని స్వాతంత్ర్యం పొందారని, ప్రజలందరూ ఆనందంగా, ఆత్మగౌరవంతో, సమానత్వంతో జీవించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దేశ ఉన్నతికి పాటుపడుదామని, ప్రతి పౌరుడు దేశభక్తిని అలవర్చుకోవాలని, స్వాతంత్ర్య భారతం వెల్లివిరుస్తోందని, రాజ్యాంగ స్ఫూర్తి మువ్వన్నెల జెండాకి సగర్వంగా సలాం చేస్తుందని, మండల ప్రజలందరికీ, ఉద్యోగస్తులకు, విద్యార్థులకు, మేధావులకు అఖండ భారతజాతికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మండల తహసిల్దార్ శ్రీనివాసరావు, ఇంచార్జ్ ఎంపీడీఓ శ్రీకాంత్ నాయుడు, ఎస్ఐ లు జక్కుల సతీష్, గుర్రం కృష్ణ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**లింగాల గణపురం, ఆగస్టు, 15 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రవీందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.



మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రఘురామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ శ్రావణ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేశారు. స్థానిక గ్రంథాలయంలో వెంకన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన వైద్యాధికారి స్వర్ణలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కుంటి రామచందర్,కార్యక్రమంలో వీధి శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**-గ్రామ గ్రామాన రెపరెపలాడిన మువ్వన్నెల జెండా.**

**-స్వాతంత్రం కోసం ఎందరో ప్రాణాలను పణంగా పెట్టారు.**

**తహశీల్దార్ నాగరాజు,ఎంపీడీవో విజయ లక్ష్మి.**

**బయ్యారం,ఆగస్టు 15. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం స్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు ప్రాణాలు అర్పించి దేశం కోసం పోరాడి స్వాతంత్రాన్ని సిద్ధించారని మండల తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీవో విజయ లక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నాగరాజు, ఎంపీడీవో కార్యాలయంలో విజయలక్ష్మి,బయ్యారం పోలీస్ స్టేషన్లో సీఐ రవి కుమార్,బీజేపీ పార్టీ కార్యాలయంలో నాయిని శ్రీనివాస్,సొసైటీ కార్యాలయంలో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి.గంధంపల్లి సబ్ స్టేషన్ లో ఏఈ సుమన్, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.విజయ్ కుమార్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈఓ దేవేంద్ర చారి,యూనని వైద్యాశాలలో డా.శంకర్,బయ్యారం మండలంలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయలలో పంచాయతీ సెక్రటరీలు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి,పోలీస్ సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది,తుమ్మల శ్రీనివాస్, ఊకె రామ్మూర్తి,కురియాల చంద్రయ్య, రామారావు,క్రాంతి,పంచాయతీ రాజ్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అమీనాబాద్ మోడల్ స్కూల్ లో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**-త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ప్రిన్సిపల్ చిట్టే జ్యోతి**

**చెన్నారావుపేట ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ లో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చిట్టే జ్యోతి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి పిల్లలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలం వలన ఈ రోజు మనము స్వతంత్రంగా జీవించగలుగుతున్నాం వారి త్యాగఫలం మరువలేనిది స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మనము స్వతంత్ర కోసం అమరులైన ప్రతి స్వతంత్ర సమరయోధుల గురించి తెలుసుకొని మనము కూడా మన కోసం కాకుండా దేశం కోసం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. దేశంలో అన్ని పండుగల కన్నా జనవరి 26 ఆగస్టు 15 అనే పండుగలే పెద్దమని తెలియజేశారు. ఆగస్టు 15 జరిగే జెండా కార్యక్రమము దాని యొక్క చరిత్ర దానికోసం అహర్నిశలు కృషిచేసిన స్వతంత్ర సమరయోధుల గురించి ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు తెలుసుకొని ప్రతిరోజు ప్రార్థన సమయంలో తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ డి రాజు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలి

**తహశీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ విజయ లక్ష్మి.**



**బయ్యారం, ఆగస్టు 15. ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక చేసిన నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని,ఎవరు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని తహశీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ విజయ లక్ష్మి ప్రజలకు సూచించారు.మండలంలో పెద్ద చెరువు శుక్రవారం సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడుతు భారీ వర్షాలు,వరదలు వచ్చే అవకాశం ఉన్నందున భారీ వర్షాల దృష్ట్యా బయ్యారం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు.గ్రామాల్లో చెరువులు, వాగులు అలుగుల వద్ద వరద ప్రవాహం ఉధృతిగా ఉన్నదన్నారు. ఎవరు వాగుల వంక రోడ్లు దాటోదని, నీటిలోకి దిగవద్దని,చేపల వేటకు వెళ్ళవద్దని జలరులకు సూచించారు. అత్యవసర సమయాల్లో దయల్ 100 కు, ఫోన్ చేసి పోలీసు సేవలు పొందాలన్నారు.ముఖ్యంగా ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, ఇంట్లో తడిసిన గోడలను తాకోద్దని కోరారు. శిధిలావస్థలో ఉన్న నివాసాల్లో ఉండకూడదని అన్నారు.మూడు రోజుల పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఆర్ఐ సందీప్,పంచాయతీ సెక్రటరీ సంగీత,ప్రసాద్,సాయి,రికార్డ్ అసిస్టెంట్ వెంకన్న వారి వెంట ఉన్నారు.

# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఎస్ఐ కృష్ణ ప్రసాద్ కు సత్కారం

**వాజేడు, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి):**
79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీ రామాంజనేయ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ లు, ఓనర్ లు అందరూ కలిసి వాజేడు మండలంలోని పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ కు శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆటో యూనియన్ తరపున తిప్పనపల్లి రాము మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లకు ఎస్ఐ కృష్ణ ప్రసాద్ ఎల్లప్పుడూ అండగా ఉంటూ మాకు తగు జాగ్రత్తలు చెప్తూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, అతివేగంగా నడపరాదని తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపి సహకరిస్తున్నారని అన్నారు. అనంతరం ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వాహనాలకు



ఇన్సూరెన్స్ లు, పర్మిట్, డ్రైవర్లకు లైసెన్సులు తప్పనిసరి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు తిప్పనపల్లి రాము, బచ్చు నాగరాజు, పూజారి సత్తిబాబు, ఆటో డ్రైవర్లు ఉన్నారు.

# భూపాలపల్లి బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్‌గా ఊరటి మునెందర్ నియామకం

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఆగస్టు 15:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ మీడియా కన్వీనర్‌గా ఊరటి మునెందర్ నియమితులయ్యారు. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ఆదేశాల మేరకు,జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఊరటి మునెందర్ మాట్లాడుతూ "బీజేపీభావజాలాన్ని, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు స్వచ్ఛందంగా చేరవేయడం, పార్టీ కార్యకలాపాలను విస్తృతంగా ప్రచారం చేయడం నా ప్రధాన బాధ్యత అని జిల్లా లోని ప్రతి



గ్రామం,ప్రతి మండలానికి పార్టీ స్వరం చేరేలా కృషి చేస్తాను"అని అన్నారు.జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ... మునెందర్ పార్టీకి చిత్తశుద్ధితో పనిచేసే నాయకుడు అని మీడియా విభాగంలో ఆయన అనుభవం పార్టీకి మరింత బలాన్నిస్తుంది అనిఅభిప్రాయపడ్డారు. ఈ నా పార్టీ పదవికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి, జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి కి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి కి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న కి కన్నం యుగదీశ్వర్ కు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

# తల్లిదండ్రుల పేరు నిలబెట్టేలా చదవాలి మీ సంతకం ఆటోగ్రాఫ్ గా కావాలి

**-కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి**

**భీమదేవరపల్లి ,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**
భీమదేవరపల్లి :స్వాతంత్ర్యం సిద్ధించి 79 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, వంగర పివి రంగారావు గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో 79 అడుగుల ఎత్తైన జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురుకుల ప్రిన్సిపాల్ సుల్తానా ఆఫ్రినా అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ "%-% దేశానికి దిశా నిర్దేశం చేసిన పివి గడ్డమీద జాతీయ జెండా ఆవిష్కరించడం ఎంతో స్ఫూర్తిదాయకం. నేటి విద్యార్థులు పీవీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించగా, ఉపాధ్యాయులు స్వాతంత్ర్య యోధుల త్యాగాలపై ప్రసంగించారు. కార్యక్రమం విజయవంతంగా సాగి, విద్యార్థుల్లో జాతీయ పట్ల గౌరవభావం నింపింది.తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని మీరు ఉన్నత చదువులు చదివాక మీ సంతకం ఆటోగ్రాఫ్ కావాలని కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశానుసారం హనుమకొండ సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమాఉత్తర్వులతో మండలంలోని వంగర పివి రంగారావు ఆశ్రమ పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 79 అడుగుల జాతీయ పతాకాన్ని ఏసీపి చేతుల మీదుగా ఆవిష్కరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎసిపి మాట్లాడుతూ




విద్యార్థినిలతో మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు చేసే కష్టాన్ని గుర్తించుకోవాలని మీయొక్క అభివృద్ధి తల్లిదండ్రుల ధ్యేయంగా పనిచేస్తూ వారు తిన్న తినకున్న మీకు వేడి వేడి అన్నం పెట్టి చదివిస్తున్నారని ఆయన అన్నారు. అమ్మానాన్నల కష్టాన్ని గుర్తుచేసుకొని ప్రతి ఒక్క విద్యార్థిని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి మీ యొక్క సంతకాన్ని ఆటోగ్రాఫ్ గా ప్రజలు తీసుకోవాలని సూచించారు. ఆడపిల్లలే కదా అని అశ్రద్ధ చేయకుండా తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు సరైన వ్యవస్థను ఏర్పాటు చేసి వారి ఉన్నత చదువులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, ఎస్ఐలు ప్రవీణ్ కుమార్, సాయిబాబు, దివ్య లతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యదర్శిగా జిట్టబోయిన సాంబయ్య

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 15 :**
భూపాలపల్లి జిల్లా బీజేపీ నూతన కమిటీలను ప్రకటించింది. జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి కమిటీలను ప్రకటించారు.
బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామ్ చంద్రరావు ఆదేశాలతో నూతన కమిటీని ప్రకటించినట్లు జిల్లా



అధ్యక్షులు తెలిపారు.
గణపురం మండలానికి చెందిన జిట్టబోయిన సాంబయ్యను జిల్లా కార్యదర్శిగా ప్రకటించారు.
జిల్లా నూతన కమిటీలో స్థానం పొందిన సాంబయ్య రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎం జె పి పాఠశాల లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**శాయంపేట ఆగస్టు 15 ప్రజాజ్యోతి :**
శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎం జె పి పాఠశాలలో ప్రిన్సిపల్ రేవతి జాతీయ జెండాను ఎగురవేశారు.స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను స్మరిస్తూ జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. విద్యార్థుల పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి,ఆటల పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆర్ సి ఓ రాజ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎంతోమంది మహనీయుల ప్రాణాల త్యాగమే మనము స్వేచ్ఛగా జాతీయ జెండాను ఎగరేస్తున్నామని అన్నారు. మన అందరికీ స్వేచ్ఛనిచ్చిన మహనీయులను ఎల్లప్పుడు స్మరించుకుంటూ ఉండాలన్నారు. విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ ప్రకాష్, డి డబ్ల్యు శరత్, పి ఈ టి లు లు సతీష్, ధన్పాల్ , ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# మనుస్ హెచ్ హెచ్ ఓ సి సంస్థను అభినందించిన మంత్రి కొండా సురేఖ

**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :**79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టిబి రోగులకు పోషకాహార కిట్లు మరియు ఇతర సేవా కార్యక్రమాల్లో చేసిన సహకారానికి గాను మంత్రి కొండా సురేఖ హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహా శబరీష్ , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అప్పయ్య మనుస్ హెచ్ హెచ్ ఓ సి సంస్థను అభినందించారు.సంస్థ చేసిన సేవలను గుర్తించి ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు లకేష్, మహేష్ మాట్లాడుతూ %-% "మా సేవా కార్యక్రమాలను గుర్తించి అభినందించిన మంత్రి కొండా సురేఖ కు జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్ కు మరియు డీఎంహెచ్ఓ డా. అప్పయ్య కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే మనకు దక్కిన స్వేచ్ఛ

**శాయంపేట ఆగస్టు 15 ప్రజాజ్యోతి :** ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే మనకు స్వేచ్ఛనిచ్చిందని దేశ స్వాతంత్రం సిద్ధించిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల స్వాతంత్ర్య కాంక్షలు నెరవేర్చి అమరులైన త్యాగమూర్తులకు శిరస్సు వంచి నమస్సుమాంజలు అర్పిస్తున్నామన్నారు. దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుతూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు రవీందర్ చిందం రవి, కుమారస్వామి, కృష్ణమూర్తి, రాజ్ కుమార్, హైదర్, ఐలయ్య, వరదరాజు, కట్టయ్య, మార్కండేయ, రఫీ, రవి, సుదర్శన్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## పిఏసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు పుట్టినరోజు వేడుక

**- ఘనంగా నిర్వహించిన నాయకులు,కార్యకర్తలు**

**వెంకటాపురం,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఏసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు పుట్టినరోజు వేడుకలను శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం పార్టీ నాయకులు,కార్యకర్తలు వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేయించి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు,బ్లాక్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,బాలసాని వేణు,సీనియర్ నాయకులు కాల్వ సుందర్రావు,మద్దుకూరి ప్రసాద్,మాజీ ఎంపిటిసిలు గార్లపాటి రవి,కొండపర్తి సీతాదేవి,యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ,శ్రీరాముల రమేష్,సొసైటీ సభ్యులు పల్నాటి ప్రకాష్ రావు,కార్యకర్తలు,సొసైటీ సిబ్బంది,పత్రిక విలేఖరులు తదితరులు పాల్గొన్నారు.



## విశ్వశాంతి విద్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గార్ల, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**గార్ల మండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయం లో 79వ స్వాతంత్ర దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. విద్యాలయ ప్రిన్సిపల్ పసుపులేటి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో విశ్వతెలంగాణ భవన్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలుశాంతి విద్యాలయ కరస్పాండెంట్, సొసైటీ చైర్మన్ వల్లమూడి దుర్గాప్రసాద్, సెల్ బీరవల్లి సంజీవ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనగా ప్రిన్సిపల్ పసుపులేటి రమేష్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యత ను విదార్థులకు వివరించారు. విశ్వశాంతి విద్యాలయంలో గత 2005-06 విద్యాసంవత్సరంలో 10వ తరగతి వరకు విద్య ను అభ్యసించిన పాత పోచారం గ్రామానికి చెందిన శగంటి రాజేష్ ప్రస్తుతం ఖమ్మం పట్టణం లో సాయిరాం ఆసుపత్రి లో గాస్ట్రో ఎంట్రాలజీ డిపార్టుమెంటులో గాస్ట్రో ఎన్ వో సర్జన్ డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. పాఠశాలలో విద్యను అభ్యసించిన అభిమానంతో 2024-25 విద్యాసంవత్సరంలో 10వతరగతి పరీక్షలలో గార్ల మండల ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన చిన్నారులకు తన నాన్న గారైన శగంటి శ్రీనివాసరావు పేరు మీద విద్యాలయ కరస్పాండెంట్, ప్రిన్సిపల్, లతో కలిసి తన చేతుల మీదుగా నగదు ను అందజేశారు.ప్రథమ బహుమతి 5వేలు,ద్వితీయ బహుమతి 3వేలు,తృతీయ బహుమతి 2వేలు నగదు తో పాటు మెమొంటోలను చిన్నారులకు అందించి అభినందించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి పాటలు, నృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరింపచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**త్రివర్ణ ప్రతాకాన్ని ఎగరవేసిన ఎమ్మార్వో ఎండి ఆబిద్ ఆలీ.**

**చెన్నారావుపేట ఆగస్టు 15( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మార్వో ఎండి అబిద్ ఆలీ త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో రజని ఆర్ఐ లు రషీద్, మమత సీనియర్ అసిస్టెంట్ రవి జూనియర్ అసిస్టెంట్ అంజాత్, శ్రవణ్ ,రాజు,శోభ రికార్డ్ అసిస్టెంట్ శీను ,కోటి తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**నల్లబెల్లి,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాని, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న తో కలిసి ఎగురవేసి మండల ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి



కొత్తపల్లి కోటిలింగాచారి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ %ు%. మోహన్ రావు, క్లస్టర్ బాధ్యులు ఇంగ్లీ శివాజీ, మామి%శీ%డ్ల మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు నానబోయిన రాజారాం, ఊరటి అమరెందర్, జన్ను జయరావ్, గూగులోతు సారయ్య, వైనాల వీరస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, ముఖ్య నాయకులు పరికి కోర్నేల్, బుస సదయ్య, రామూర్తి, సామల దేవేందర్, వేల్పుల రవి, యూత్ నాయకులు మేడిపెల్లి రాజు, వైనాల మధు, సద్దాం, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**వెంకటాపురం,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ దిమ్మె వద్ద గులాబీ శ్రేణులు శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు గంప రాంబాబు చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి మాట్లాడుతూ..భారతదేశానికి వలస వచ్చిన బ్రిటిష్ వాళ్ళు మన భారతీయుల పైనే పెత్తనం చెలాయిస్తూ భారతీయులను బానిసలాగా చేసి భారతీయులతో అనేకమైనటువంటి వెట్టి చాకిరి చేయిస్తూ భారతీయులను అవమాన పాలు చేస్తూ అనగదొక్కుతూ పెత్తనం చెలాయిస్తున్న సందర్భంలో భారతదేశంలోని అనేకమంది మేధావులు,స్వతంత్ర



సమరయోధులు మహాత్మా గాంధీ,నెహ్రూ,సుభాష్ చంద్రబోస్,రవీంద్రనాథ్ ఠాగూర్,జవహర్ లాల్ నెహ్రూ,భగత్ సింగ్,ఇలా అనేకమంది మహానుభావులు భారతదేశ స్వతంత్రం కొరకు ప్రాణ త్యాగాలు చేసి స్వతంత్రం తీసుకు తీసుకువచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ,ముదుంబా శ్రీనివాస్,బిఆర్ఎస్ అధికార ప్రతినిధి దర్ర దామోదర్,ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్,యూత్ అధ్యక్షులు కొండపర్తి నాని,యువ నాయకులు గడ్డం వివేక్,మాజీ సర్పంచ్ పూనెం శ్రీదేవి,మాజీ వార్డు సభ్యులు కిరణ్,మాజీ మహిళా అధ్యక్షురాలు జానకమ్మ,జక్కుల సమ్మయ్య,మల్లేష్,తుమ్మ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరణకు నోచుకోని నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

**నర్సంపేట/ప్రజాజ్యోతి:** భారతదేశ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గత 79 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరుపుకుంటున్న జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నేడు నర్సంపేట ప్రథమ పౌరునిగా పిలుచుకునే శాసనసభ్యులు ప్రజల చేత ఎన్నుకోబడి ప్రభుత్వ కార్యాలయంగా పిలుచుకొనబడిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేడు జాతీయ జెండా ఆవిష్కరణ జరగకపోవడం నియోజకవర్గ ప్రజల దురదృష్టం. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడి ప్రభుత్వ కార్యాలయంలో కార్యకలాపాలు నిర్వహిస్తు ప్రభుత్వం చేత జీతభత్యాలు తీసుకుంటూ జెండా ఆవిష్కరణ జరుపకపోవడం చట్టరీత్యా నేరంగా కూడా ప్రజలు భావించవచ్చును.నియోజకవర్గ ప్రజలు కోరుకున్న మార్పు బహుశా జాతీయ జెండా ఆవిష్కరణ చేయకపోవడమేనా, దేశభక్తి, జాతీయ భావం కలిగిన ప్రతి




పౌరుడు విధిగా నిర్వాయించవలసిన కర్తవ్యాన్ని నేడు ప్రజల చేత ఎన్నుకోబడిన వ్యక్తులు నిర్వహించకపోవడం ముమ్మాటికి చట్టవిరుద్ధమే.

# రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు15:** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెరుమండ్ల తిరుపతి గౌడ్ శుక్రవారం జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమ%శీ%లో ప్రధాన కార్యదర్శి యాంసాని సంతోష్,కోశాధికారి కాసిడి రవీందర్ రెడ్డి, ఆర్గనైజర్ సెక్రెటరీ నల్లబెల్లి అభినవ రావు, జాయింట్ సెక్రెటరీ గడ్డం వెంకటస్వామి తుమ్మల రవీందర్, వైస్ ప్రెసిడెంట్ పిట్ట బిక్షపతి , అల్లూరి రవీందర్ రెడ్డి , ఈసీ బాడీ మెంబర్లు అల్లూరి రవీందర్ రెడ్డి అంకిల్లా రఘుపతి రెడ్డి, రైస్ మిల్లర్లు ఆమని గంటి రమేష్, రణధీర్ రెడ్డి , మహేందర్ రెడ్డి, రహీముద్దీన్, శ్రీధర్, రామిడి



రమణయ్య, సదానందం, కానుగంటి మొగిలి, వెంకటేష్ , శ్రీనివాస్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండా ఆవిష్కరించిన మండల పార్టీ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి.

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 15:**
గణపురం మండల కేంద్రంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15 వరకు పూర్తి రుణమాఫీ చేస్తానన్న ముఖ్యమంత్రి మాటలు ఏమయ్యాయని ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి రెండవ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతున్నప్పటికీ ఇంకా రుణమాఫీ కాకపోవడం రైతులను విస్మరించడమే అని అన్నారు. ఇప్పటికైనా రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి,



పెంచల రవీందర్, మాజీ సర్పంచ్ లు కట్ల శంకర్, పల్లెబోయిన సదయ్య, నాయకులు జానయ్య, మామిండ్ల సాంబయ్య యాదవ్, రజాక్,శామ్యూల్, శ్రావణ్, లాలూ, మార్క సాయి, వాజిద్, చక్రి, హాఫీజ్, శివ,గౌతమ్, సాయిరాం, ఉశాల్, తదితరులు ఉన్నారు.

# శాలివాహన సంఘంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**వరంగల్ సిటీ, ఆగస్టు 15(ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 42వ డివిజన్ రంగశాయిపేట లోని శ్రీ శాలివాహన (కుమ్మరి) డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం సంఘం భవనంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘం అధ్యక్షుడు ఆవునూరి రవి భరత మాత చిత్రపటానికి పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టారు. అనంతరం ఉపాధ్యక్షుడు ఆవునూరి కుమారస్వామి (గద్దం) జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ప్రధాన కార్యదర్శి కందికొండ మోహన్ మాట్లాడుతూ నాడు బ్రిటిష్ పాలనలో



మగ్గుతున్న భారతీయులకు స్వతంత్రం అందించడానికి ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని అన్నారు. కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.ఘనంగా సంఘం 6వ మహాసభరంగశాయిపేట శ్రీ శాలివాహన (కుమ్మరి) డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ 6వ మహాసభను (12వ వార్షికోత్సవం) శుక్రవారం సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శాలివాహన చక్రవర్తి, కవయిత్రి మొల్లమాంబ చిత్రపటాలకు పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం కోశాధికారులు ఆవునూరి కుమారస్వామి, ఆకారపు బిక్షపతి లు సంఘం 2023-25 వార్షిక నివేదికను సభ్యులకు ప్రవేశపెట్టారు. అనంతరం సంఘం ప్రధాన కార్యదర్శి కందికొండ మోహన్ మాట్లాడుతూ సంఘ సభ్యుల ఆర్థిక అభివృద్ధికి సంఘం ఎంతగానో దోహదపడుతుందని దానిని సక్రమంగా వినియోగించుకొని ప్రతి ఒక్క సభ్యుడు అభివృద్ధి పథంలో వెళ్లాలని సూచించారు. అనంతరం ఇటీవల రంగశాయిపేటలోని ప్రాచీన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ధర్మకర్తల మండలి డైరెక్టర్ గా ఎన్నికైన ఆవునూరి కుమారస్వామిని సంఘం సభ్యులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్న శంకేసి రాజేష్



**వరంగల్ సిటీ, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**
79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పరేడ్ గ్రౌండ్ హనుమకొండ జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు రాష్ట్ర అటవీశాఖ మాత్యులు కొండ సురేఖ మరియు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందజేశారు. అందులో భాగంగా వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వ మేటర్నిటీ హాస్పిటల్ లో పనిచేస్తున్న నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటకు శంకేసి రాజేష్ తన విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రతిభ పురస్కారంనకు ఎంపికై శుక్రవారం అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ అప్పయ్య, ప్రోగ్రాము ఆఫీసర్ డాక్టర్ మదన్ మోహన్, వరంగల్ జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్, కార్యదర్శి గాజే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గద్దల రాజు, పోలుసాని దుర్గారావు మరియు సిటీ, జిల్లా నాయకులు, రంగ శాయిపేట్ యూత్ ఫోర్స్(ఆర్ వై ఎఫ్), సుభాష్ చంద్రబోస్ పరపతి సంఘము కార్యవర్గం, దామర గుట్టల వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు శంకేశి రాజేష్ ను అభినందించారు. రాజేష్ మాట్లాడుతూ ఈ అవార్డు తో తనకు బాధ్యత మరింత పెరిగిందని, ఇందుకు సహకరించిన సిబ్బందికి మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి, తోటి సిబ్బంది కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అనాధ ఆశ్రమం లో సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 15:**
గణపురం మండల కేంద్రానికి చెందిన %వీణ% ఇమ్రాన్(ఇమ్రాన్ఈవెంట్స్)సిరికొండ ప్రశాంత్ వీర అభిమానీ సిరికొండ ప్రశాంత్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు జన్మదినం సందర్భంగా భూపాలపల్లి లో అనాధ పిల్లల %నవీ=ణా% ఆశ్రమం లో పిల్లతో కలిసి సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇమ్రాన్ వెంట నిఖిల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగధనుల పోరాట ఫలితమే స్వతంత్ర భారతం

## 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ సిటీ, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని 40వ డివిజన్లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పలు కాలనీల్లో స్థానిక కార్పొరేటర్ కార్పొరేటర్ మరుపల్ల రవి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల ఫలితంగానే బ్రిటిష్ పాలకుల నుండి మన భారతదేశానికి స్వాతంత్రం లభించిందని అన్నారు. దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో మన దేశ సైనికులు ఏ విధంగా పోరాటం చేస్తున్నారో అదే స్ఫూర్తితో అంతర్గత రక్షణ కొరకై ప్రతి ఒక్కరూ కంకణ బద్దులై ఉండాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మాటేటి శ్యామ్, సుందర్, నర్మెట కుమారస్వామి, అల్లావుద్దీన్, ఏర కోటేశ్వర్, మరుపల్ల గౌతమ్, మాడిశెట్టి హరి, గోనె మధు, నర్మెట అక్షయ్, మాటేటి రజిత, ఆకుల నరేష్, గుడిమల్ల రాజేందర్, పరిమళ రాయసమ్మయ్య, కోరే కోమల, సిరిమల్ల సక్కుబాయి, సింగారపు కృష్ణ లు ఉన్నారు.

# ఏసిపి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వరంగల్ సిటీ, ఆగస్టు15 (ప్రజాజ్యోతి):**



వరంగల్ సబ్ డివిజన్ ఏసీపీ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏసిపి నాగ్రెల్ శుభం ప్రకాష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పౌరుల భద్రతే లక్ష్యంగా పోలీసులు నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. జాతీయ గీతాలాపనతో స్వాతంత్ర్య సమరయోధులకు పోలీస్ అధికారులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో క్రైమ్ ఏసీపీ పి. సదయ్య, మట్టెవాడ, ట్రాఫిక్, క్రైమ్ ఇన్స్పెక్టర్లు కరుణాకర్ రావు, సుజాత, రాఘవేందర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ టైపిస్ట్ గా ప్రశంసా పత్రం అందుకున్న కొట్టె గంగాధర్



79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టైపిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న కొట్టె గంగాధర్ శుక్రవారం ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా వరంగల్ కలెక్టర్ సత్య శారద చేతుల మీదుగా ఉత్తమ టైపిస్ట్ ఉద్యోగిగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా నల్లబెల్లి కార్యాలయ సిబ్బంది ఈ పంచాయతీ ఆపరేటర్లు రఘువరన్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 15:**
79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గణపురం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులతో ప్రజా ప్రతినిధులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసిన భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్ అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ.. ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళా లీడర్లు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న
### మాజీ ఎమ్మెల్యే గండ్ర.



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 15:** గణపురం మండల కేంద్రానికి చెందిన గాజర్ల రాజు(చింటూ) తండ్రి గాజర్ల రఘుపతి మొదటి సంవత్సరికం కార్యక్రమానికి హాజరై రఘుపతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని నరసింహారావు, మాజీ సోసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లు నడిపెల్లి మధుసూదన్ రావు, పెంచల రవీందర్, తోట మానస శ్రీనివాసు, పల్లెబోయిన సదయ్య, కట్ల శంకరయ్య, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, నాయకులు దాసరి రవి ఈడబోయిన సంతోష్, శ్రవణ్, సాయి, హాఫీస్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఉత్సాహంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నర్సంపేట/ప్రజాజ్యోతి:**
నర్సంపేట స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందోత్సాహాలతో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్వచర్ల అమర్ నాథ్ పతాకావిష్కరణ గావించి తరువాత దేశభక్తి , సమాజం లో మసలు కోవలసిన తీరు , చదువు సంస్కారం మరియు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన సమరయోధుల అడుగు జాడలలో నడుచు కోవలసిన తీరు తెన్నుల గురించి మార్గదర్శనం గావించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు దేశ నాయకుల వివిధ వేషధారణలు, దేశభక్తి గీతాల నృత్య ప్రదర్శనలు , పిరమిడ్ ఆకారంలో ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన, మల్లెపాటి శ్రీధర్, చైర్ పర్సన్,శ్రీమతి, విద్య, డిజియమ్,



చేతన్,ఎజియమ్, పద్మాకర్, ప్రిన్సిపల్ శ్రీ కల్వచర్ల అమర్ నాథ్,అకాడమిక్ కో-ఆర్డినేటర్లు, తిరుమల్ రెడ్డి,అశ్విని,సుధ,డీన్ చిరంజీవి, ప్రైమరీ ఇంచార్జ్, స్రవంతి,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్, మానస, తల్లి తండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 15:**
గణపురం మండల కేంద్రంలో 79 స్వతంత్ర జాతీయ జెండా కార్యక్రమం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఇట్టి జెండా ఆవిష్కరణ కు బిజెపి పార్టీ ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి జిట్టబోయిన సాంబయ్య పాల్గొన్నారు.
జాతీయ జెండాను ఆవిష్కరించిరు ఇట్టి కార్యక్రమం లో విద్యార్థులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## నిర్మల హై స్కూల్ లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు





**గార్ల,ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**
గార్ల మండలం లో ఉన్నటువంటి నిర్మల హై స్కూల్ లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ కి విద్యార్థులు అధికసంఖ్యలో హాజరయ్యారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ జెన్సి కరస్పాండెంట్ సిస్టర్ మిర్పి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్ జెన్సీ మాట్లాడుతూ దేశభక్తి ,సమాజం లో మసలు కోవలసిన తీరు,చదువు సంస్కారం మరియు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన సమరయోధుల అడుగు జాడలలో నడుచు కోవలసిన తీరు తెన్నుల గురించి మార్గదర్శనం గావించారు. అలాగే దేశం కోసం పోరాడిన నాయకులు ,స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణ ను ధరించి అందరినీ అబ్బురపరిచారు.అలాగే దేశభక్తి తో నిండిన పాటల్ని పాడారు.తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు విద్యార్థులు దేశభక్తి వెల్లివిరిసేలా దేశభక్తి పాటలకు డ్యాన్స్ చేశారు.నిర్మల హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ గా గార్ల నెహ్రూ సెంటర్, మెయిన్ రోడ్డు,పెద్ద బజార్ అని తిరుగుతూ దేశనాయకుల , స్వాతంత్ర్య సమర వీరుల స్లోగన్స్ ఇస్తూ గార్ల నెహ్రూ సెంటర్లో గార్ల పురవీధులు అన్ని తిరుగుతూ మ్యూజికల్ బ్యాండ్ తో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరేష్ ,బాలస్వామి, ప్రవీణ్,శేఖర్, నరేష్,శివకృష్ణ,సురేందర్,నాగమల,సరిత,శిరోమణి,రమణ,కొచ్చు తెరిసా,వైస్ ప్రిన్సిపల్ స్మిత లిస్సి, ఆన్సలిన్ జోబి సిని మరియా,కరుణ,సౌందర్య,నజియా, అరుణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విధినిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన
### పోలీస్ స్టేషన్ సిబ్బందిని సన్మానించిన- ఎస్సై గోవర్ధన్.

**నల్లబెల్లి ఆగస్టు 15 (ప్రజాజ్యోతి ):**
విధి నిర్వహణలో అంకిత భావంతో ఉత్తమ సేవలను అందించి పంద్రాగస్టు సందర్భంగా అవార్డ్స్, రివార్డ్స్ సాధించిన నల్లబెల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎస్సై గోవర్ధన్ శాలువాతో సన్మానించారు పంద్రాగస్టు సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విధి నిర్వహణలో రివార్డ్స్ ను అందుకున్న స్టేషన్ సిబ్బంది శ్రావణ్, విజయ్, రేవంత్ లతో పాటుగా స్టేషన్లో ఉత్తమ సేవలు అందించిన బాలు , పూర్ణచందర్ , స్వర్ణ లను



స్థానిక ఎస్సై గోవర్ధన్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.ఉత్తమ సేవలు అందించిన వారిని అభినందించారు.గత ఏడాది కృషికి గుర్తింపుగా ఈ సత్కారాలు నిర్వహించారు ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు ధన్యవాదాలు తెలిపారు.

# పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

## గౌరవ వందనం స్వీకరించిన మంత్రి కొండా సురేఖ





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 15,(ప్రజా జ్యోతి):**
79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హనుమకొండ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నందు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిధిగా హాజరై పోలీస్ గౌరవ వందనం స్వీకరించి తదుపరి జాతీయ పతాకావిష్కరణ గావించారు. అనంతరం జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సమగ్ర వివరాలు తెలియచేశారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక



కార్యక్రమాలు అందరినీ అలరించాయి. స్వాతంత్ర్య సమర యోధులను శాలువాలతో సన్మానించడం జరిగింది. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన స్టాల్స్ లను మంత్రి తిలకించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ నగర సిపీ సన్ ప్రీత్ సింగ్, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్, ఇతర జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

---

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


హనుమకొండ కలెక్టరేట్ లో...


హనుమకొండ డిసిసి భవన్‌లో


హనుమకొండ కూడా ఆఫీసులో

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 15,(ప్రజా జ్యోతి):**
79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు.
స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేశారు. అదేవిధంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, తదితర పార్టీ నాయకులు తమ పార్టీ కార్యాలయలలో, అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ కార్యాలయలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.


హనుమకొండ బిఆర్ఎస్ పార్టీకార్యాలయంలో


హనుమకొండ బిజెపి కార్యాలయంలో


పరకాల క్యాంపు కార్యాలయంలో


పరకాల అమరధామంలో


పరకాల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో


పరకాల బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో..


పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో


పరకాల వ్యవసాయ మార్కెట్లో...

## ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించిన

### ఓసీ త్రి ట్రక్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 15:** గణపురం మండలం పరుశురాంపల్లి పరిధిధిలోని ఓసీ త్రి లో నూతనంగా ఏర్పడిన కార్మికుల యూనియన్ నాయకులు 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను యూనియన్ ప్రెసిడెంట్ మాచర్ల కనుకయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంన్నారు ఇట్టి కార్యక్రమం లో యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ

**నల్లబెల్లి ఆగస్టు 15 (ప్రజా జ్యోతి ):**



వరంగల్ జిల్లా నల్లబెల్లి తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ముప్పు కృష్ణ ఉత్తమ తహసిల్దారుగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా సేవా పురస్కారాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ కు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## అంబేద్కర్ యువజన సంఘము ఆధ్వర్యంలో ఆర్థికసహాయం

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 15:**



గణపురం మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన ఎలుకపెల్లి సాంబలక్ష్మి భర్త పిల్లలు ఎవరూ లేని అనాధ అనారోగ్యంతో మృతి చెందిన మృతురాలి దహన సంస్కరాల కోసం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించగా మేనకోడలైన బోట్ల స్వప్న సతీష్ లకు 3000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దూడపాక దుర్గయ్య ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్ మాజీ వార్డ్ మెంబర్ కోలేపాక అనిల్ కొలెపాక శంకర్ మల్యాల రమేష్ మైనార్టీ మండల నాయకుడు ఎండి సైదులు ఎండి మౌల మల్యాల సౌడలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంస పత్రాలు అందుకున్న అధికారులు

**పరకాల, ఆగస్టు 15, (ప్రజా జ్యోతి)**



79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిమ కనబరిచిన పరకాల ఏసిపి చిర్ర సతీష్ బాబు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ,హన్మకొండ కలెక్టర్ స్నేహ శబరిష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అదేవిధంగా పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఇరువురిని పరకాల పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు అభినందించారు.

